Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

# ఆపరేషన్ ఆకర్ష్‌తో..
# ఢిల్లీలో ఈటల

## చేరికల జాబితతో ఢిల్లీకి వెళ్లిన ఈటెల, డికె అరుణ



నేతల అనుమతి రాగానే ఆపరేషన్ ఆకర్ష్‌లోకి భారీ చేరికలు

కార్పొరేట్ కాలేజీల్లో టీఆర్ఎస్ నేతలకు పార్ట్‌నర్ షిప్

బాసర ట్రిపుల్ ఐటి సమస్యలను పట్టించుకోరా : బండి సంజయ్

125 గ్రామాల మీదుగా 325 కిలోమీటర్ల మేర బండి పాదయాత్ర

**కరీంనగర్, ఆగస్ట్ 1 (యదార్థవాది) :** ముఖ్య మంత్రి కేసీఆర్ ఢిల్లీ పర్యటనకు వెళ్లి ఏం చేశారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ప్రశ్నించారు. ఇక్కడ వరదల్లో ప్రజలు మునిగితే అక్కడ ఆయన ఏ గనకార్యం చేశారని మండిపడ్డారు. సోమవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ట్రిపుల్ ఐటీ విద్యార్థుల సమస్యలు సీఎంకు కనపడవా? అని నిలదీశారు. బాసరలో మిగతా 2లో..

## వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మాదే గెలుపు: సంజయ్



2లో..



## హైదరాబాద్‌లో కాల్పుల అలజడి

కాల్పుల్లో రియల్టర్ ఇస్మాయిల్ మృతి

దర్యాప్తు చేస్తున్న పోలీసులు

2లో..

## వరద బాధితులను బెదిరిస్తున్న వైసిపి

ప్రభుత్వం తీరుపై మండిపడ్డ చంద్రబాబు



2లో..

6న ఢిల్లీకి చంద్రబాబు

# మద్యనిషేధంపై.. మాట తప్పిన జగన్



నిషేధం అంటే బ్రాండ్లను నిషేధించడమా

రుషికొండకు వెళుతుండగా నిరాయణ తదితరుల అరెస్ట్

జగన్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ సిపిఐ నేత నారాయణ

**విశాఖపట్టణం, ఆగస్ట్ 1 (యదార్థవాది) :** సంపూర్ణ మద్య నిషేధం అమలు చేస్తామని జగన్ పదే.. పదే చెప్పారని, కానీ ఇప్పుడు మాటతప్పి మద్యనిషేధం లేదని అనడం దారుణమని ఏపీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డిపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ మండిపడ్డారు. ఇదేనా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కడం అని అన్నారు. సోమవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ కావాలంటే ఎన్నికల సమయంలో జగన్ మాట్లాడిన క్యాసెట్లు బయటకు తీసి చూడాలన్నారు. మద్య నిషేధం అంటే... గతంలో ఉన్న బ్రాండ్స్ నిషేధించడమా అని ప్రశ్నించారు. ఎన్నికల మ్యానిఫెస్టో లో పెట్టిన వాటిని.. అమలు చేయక పోతే క్రిమినల్ యాక్షన్ తీసుకోవాలన్నారు. మద్యపానాన్ని నిషేధిస్తామని అనలేదని జగన్ దైవ ప్రమాణం చేస్తే... తాము ఇక ఈ అంశంపై మాట్లాడమని అన్నారు. వైసీపీ మ్యానిఫెస్టోని.. ఆ పార్టీ నేతలే నమ్మడం లేదన్నారు. ఏపీలో మద్యం అమ్మకాలు పెరిగాయని, ఆ ఆదాయాన్ని కుదవ మిగతా 2లో..



2లో..

## రాష్ట్రంలో మళ్ళీ వర్షాలు

వెల్లడించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం



2లో..

## హస్తినకు చేరుకున్న కాంగ్రెస్ సీనియర్లు



# నగరంలో ర్యాష్ డ్రైవింగ్‌పై.. లేజర్ గన్ కెమెరాలు

అతివేగంతో వెళితే వెయ్యి వరకు జరిమానా

ట్రాఫిక్ పోలీసుల నిర్ణయం

**హైదరాబాద్, ఆగస్ట్ 1 (యదార్థవాది) :** హైదరాబాదులో వాహనాల స్పీడ్ లిమిట్ పెరిగడంతో.. గ్రేటర్ హైదరాబాదు పరిధిలో మొత్తం మూడు స్పీడ్ లిమిట్ కేటగిరీలుగా విభజించారు. దీంతో ట్రాఫిక్ పోలీసులు కూడా స్పీడ్ లిమిట్ పై పోకస్ పెట్టారు. వాహనదారులు స్పీడ్ లిమిట్ మించితే.. ట్రాఫిక్ పోలీసులు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తున్నారు. జిబిజీ ట్రాఫిక్‌తో మిగతా 2లో..

## లాయర్ మల్లారెడ్డి దారుణ హత్య



**వరంగల్ బ్యూరో, ఆగస్ట్ 1, (యదార్థవాది) :** ములుగు జిల్లా మల్లంపల్లి సమీపంలోని పందికుంట బస్టాప్ వద్ద లాయర్ మల్లారెడ్డిని దారుణంగా గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. మల్లారెడ్డి ములుగు నుండి మల్లంపల్లికి వస్తున్న క్రమంలో గుర్తుతెలియని వ్యక్తులు పందికుంట స్టేజీ వద్ద తన వెహికల్‌ను ఆపి ఆయనను హత్య చేసినట్లు ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. కాగా మృతుడు మల్లారెడ్డి డ్రైవర్‌ను పోలీసులు మిగతా 2లో..

# ప్రతి పేదవానికి ఇల్లు

గృహనిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

మౌళిక వసతుల కల్పనలో రాజీపడరాదు

విశాఖలో కేటాయించిన ఇళ్లను త్వరగా పూర్తి చేయాలి

కాలనీల్లో సమాంతరంగా మౌలిక సదుపాయాల కల్పనా పనులపై దృష్టి పెట్టండి

పట్టా ఇవ్వడమే కాదు, లబ్ధిదారుని స్థలం ఎక్కడ ఉందో కూడా చూపించాలి

గృహ నిర్మాణంపై సమీక్షలో సీఎం జగన్ ఆదేశాలు



**అమరావతి, ఆగస్ట్ 1 (యదార్థవాది) :** గృహ నిర్మాణం వేగవంతంగా ముందుకు సాగాలని సీఎం జగన్ అన్నారు. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు కార్యక్రమానికి అత్యంత ప్రాధానత్య ఇవ్వాలన్నారు. విశాఖలో ఇచ్చిన ఇళ్ల నిర్మాణ పనులు కూడా వేగంగా జరగాలన్నారు. కాలనీల్లో మౌలిక వసతులపై దృష్టిపెట్టాలని సీఎం జగన్ ఆదేశించారు. గృహనిర్మాణ శాఖపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంపై సీఎం మిగతా 2లో..

# ఎన్టీఆర్ కూతురు.. ఆత్మహత్య

ఇటీవలే ఉమామహేశ్వరి చిన్న కుమార్తె వివాహం

ఆరోగ్య సమస్యలతో ఉరేసుకుని మృతి

పోస్టుమార్టం పూర్తి చేసిన ఉస్మానియా డాక్టర్లు



**హైదరాబాద్, ఆగస్ట్ 1 (యదార్థవాది) :** మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ నాలుగో కుమార్తె కంఠమనేని ఉమామహేశ్వరి ఆత్మహత్యకు పాల్పడ్డరని సమాచారం. ఆమెది సహజ మరణం కాదని పోలీసులు కూడా తెలిపారు. తీవ్ర అనారోగ్య సమస్యలతో ఉమామహేశ్వరి ఆత్మహత్యకు పాల్పడినట్లు మిగతా 2లో..

చేరికల కమిటీ సిద్ధం చేసింది. ఇందులో పలువురు టీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు ఉన్నట్లు సమాచారం. బీజేపీలో చేరేవారి లిస్ట్‌ను పార్టీ హైకమాండ్‌కు చేరికల కమిటీ కన్వీనర్ ఈటల రాజేందర్, పార్టీ ముఖ్యనేత డీకే అరుణ అందజేయనున్నారు. ఈ మేరకు ఇద్దరు నేతలు ఢిల్లీ వెళ్లారు. పార్టీ జాతీయ నేతల అనుమతి రాగానే ఆపరేషన్ ఆకర్ష్‌ను భారీ స్థాయిలో తెరతీయనున్నారు. ఃారతీయ జనతా పార్టీ తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్ మూడో విడత ప్రజా సంగ్రామ యాత్ర ప్రారంభించనున్నారు. మంగళవారం నుంచి నిర్వహించే పాదయాత్ర సందర్భంగా నేడు మహాశక్తి అమ్మవారి ఆలయంలో ఆయన అమ్మవారి



ఆశీస్సులు తీసుకోనున్నారు. మూడో విడత ప్రజా సంగ్రామ యాత్ర ఆగస్టు 2న యాదగిరిగుట్ట నుంచి ప్రారంభమై 26వ తేదీన హన్మకొండ భద్రకాళి అమ్మవారి ఆలయం దగ్గర ముగియనుంది. 24 రోజుల పాటు 125 గ్రామాల మీదుగా 325 కిలోమీటర్ల మేర బండి సంజయ్ పాదయాత్ర కొనసాగనుంది. ఆలేరు, భువనగిరి, మునుగోడు, నకిరేకల్, తుంగతుర్తి, జనగామ, పాలకుర్తి, స్టేషన్ ఘన్‌పూర్, వర్ధన్నపేట, పరకాల, వరంగల్ వెస్ట్, వరంగల్ ఈస్ట్ నియోజకవర్గాల్లో పాదయాత్ర చేపట్టనున్నారు.

ప్రకటించారు. మనుగోడులో ఉప ఎన్నిక జరిగితే బీజేపీనే విజయం సాధిస్తుందని చెప్పారు. హైదరాబాద్ పార్లమెంట్ స్థానం బీజేపీ ఖాతాలో పడితే దేశానికున్న సమస్య తీరిపోతుందని బండి సంజయ్ అన్నారు. రాంపూర్, ఆజంఘడ్ లలో గెలిచిన పార్టీ హైదరాబాద్‌లో ఎందుకు విజయం సాధించలేదని ప్రశ్నించారు. టీఆర్ఎస్ కేవలం 15 స్థానాలు మాత్రమే గెలుస్తుందని అన్నారు. టీవీ డిబేట్లలో రోజూ బీజేపీని తిట్టే టీఆర్ఎస్ నేతలందరికీ చీకోటితో సంబంధాలున్నాయని బండి సంజయ్ ఆరోపించారు.

నివాసానికి చేరుకున్న పోలీసులు మూడు గంటలకు ఆమె గదిలోకి వెళ్లారు. అప్పుడు ఆమె ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించారు. కాగా అనారోగ్య సమస్యలతోనే ఆమె ఆత్మహత్య చేసుకుందని దీక్షిత పేర్కొంది. ఆత్మహత్య చేసుకున్న సమయంలో ఇంట్లో నలుగురమే ఉన్నట్లు తెలిపింది. దీక్షిత ఫిర్యాదు మేరకు పోలీసులు సెక్షన్ 174 కింద అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్నారు. కాగా సీనియర్ ఎన్టీఆర్ నాలుగో కూతురే ఉమా మహేశ్వరి. ఆమెకు ఇద్దరు కూతుళ్లు విశాల, దీక్షిత్. అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె కొన్ని నెలలుగా చికిత్స తీసుకుంటున్నట్లు సమాచారం. ఆమె మృతికి కారణం ఆత్మహత్యగా తెలియడంతో జూబ్లీహిల్స్ పోలీసులు ఉమా మహేశ్వరి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఎన్టీఆర్ నలుగురు కుమార్తెల్లో ఉమా మహేశ్వరి అందరి కంటే చిన్నది. చెల్లి కావడంతో ఆమెపై తోడ బుట్టిన వాళ్లు ఎనలేని అభిమానం చూపేవారు. ఉమా మహేశ్వరి వయసు 52 సంవత్సరాలుగా తెలిసింది. ఆమె ఆత్మహత్య చేసుకుందని తెలిసి ఎన్టీఆర్ కుటుంబం దిగ్భ్రాంతికి లోనైంది. నందమూరి, నారా కుటుంబాలు తీవ్ర విషాదంలో మునిగిపోయాయి. బాలకృష్ణ, చంద్రబాబు, జూనియర్ ఎన్టీఆర్ ఉమా మహేశ్వరి నివాసానికి చేరుకున్నారు. ఇటీవలే ఉమామహేశ్వరి చిన్న కుమార్తె వివాహం జరిగింది. ఈ వివాహానికి నారా, నందమూరి కుటుంబ సభ్యులంతా హాజరయ్యారు. ఇంతలోనే ఇలా జరగడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

## హస్తినకు చేరుకున్న కాంగ్రెస్ సీనియర్లు

న్యూఢిల్లీ, ఆగస్ట్ 1 (యదార్థవాది): హైకమాండ్ పిలుపుతో ఢిల్లీకి వెళ్లిన టీ కాంగ్రెస్ ముఖ్య నేతలు సోమవారం సాయంత్రం ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్‌తో సమావేశం అయ్యారు. సమావేశంలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, జానా రెడ్డి తదితరలు పాల్గొన్నారు. రాజగోపాల్ రెడ్డి వ్యవహారంపై ప్రధానంగా చర్చ జరగనున్నట్లు తెలుస్తోంది. అధిష్టానం దూతలుగా ఇప్పటికే ఉత్తమ్ కుమార్ రెడ్డి సహా పలువురు నేతలు రాజగోపాల్ రెడ్డిని కలిసి బుజ్జగించే ప్రయత్నం చేశారు. ఢిల్లీ వచ్చి అగ్ర నేతలతో మాట్లాడాలని చెప్పారు. అయితే ఆయన మాత్రం అందుకు నిరాకరించారు. ఢిల్లీ వచ్చే ప్రసక్తేలేదని, అవసరముంటే వారే తన వద్దకు వచ్చి మాట్లాడాలని చెప్పారు. రాజగోపాల్ రెడ్డి పార్టీ మారనున్నారన్న ఊహాగానాల నేపథ్యంలో కాంగ్రెస్ హైకమాండ్ పార్టీ సీనియర్లను హస్తినకు రావాలని ఆదేశించింది. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, కోమటి రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ఇప్పటికే ఢిల్లీలో ఉండగా.. జానారెడ్డి హుటాహుటిన హస్తినకు బయలుదేరారు.

## వరద బాధితులను బెదిరిస్తున్న వైసిపి

అమరావతి, ఆగస్ట్ 1 (యదార్థవాది) : వరద బాధితులకు సాయం చేయకపోగా.. వాళ్ల కష్టాలను నాతో చెప్పుకుంటే బెదిరిస్తారా అని తెదేపా అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. పునరావాసం కేంద్రం నుంచి మహిళలను వెళ్లగొట్టడం దారుణమని మండిపడ్డారు. గోదావరి వరదలతో సర్వం కోల్పోయిన బాధితులకు మానవతా హృదయంతో సాయం చేయాల్సింది పోయి, వాళ్ల కష్టాలను నాతో చెప్పుకున్నందుకు బెదిరిస్తారా అని తెలుగుదేశం అధినేత చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏలూరు జిల్లా వేలేరుపాడులో తాను పర్యటించినప్పుడు వరద సాయం అందలేదని తమతో చెప్పుకున్న బాధిత మహిళలను.. పునరావాసం కేంద్రం నుంచి వెళ్లగొట్టడం.. పైగా బెదిరించడం దారుణమన్నారు. వైకాపా నేతల క్రూరత్వం తెలిసిందేనన్న ఆయన.. రెవెన్యూ ఉద్యోగులు కూడా వారికి వంత పాడటం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. మనమేమన్నా ఆటవికయుగంలో ఉన్నామా? అని చంద్రబాబు ధ్వజమెత్తారు. ప్రతిపక్ష నేతలకు కష్టాలు చెప్పుకున్నందుకు ప్రతీకారచర్యలా అని మండిపడ్డారు. ప్రజలను ఆదుకోకుండా తప్పుచేసింది వైకాపా నేతలు కాదా? అని ప్రశ్నించారు. వైకాపా నేతల శాడిజాన్ని ఖండించిన చంద్రబాబు బాధితులకు సంబంధించి ఓవీడియో విడుదల చేశారు.

## 6న ఢిల్లీకి టిడిపి అధినేత చంద్రబాబు

అమరావతి, ఆగస్ట్ 1 (యదార్థవాది) : టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 6న ఢిల్లీకి వెళ్తున్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ఉత్సవాల నేషనల్ కమిటీ మీటింగ్‌లో ఆయన పాల్గొననున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆహ్వానం మేరకు వెళ్తున్న చంద్రబాబు.. ప్రధాని మోదీ అధ్యక్షతన రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్‌లో నిర్వహించే సమావేశానికి హాజరవుతారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య మహోత్సవాల సందర్భంగా 2023 వరకు ఆజాదీ కా అమృత్ ఉత్సవాలకు భారత ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

## సికింద్రాబాద్ అల్లర్ల కేసులో.. 16 మందికి బెయిల్

హైదరాబాద్, ఆగస్ట్ 1 (యదార్థవాది) : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సికింద్రాబాద్ అల్లర్ల కేసులో నిందితులకు బెయిల్ మంజూరైంది. రైల్వే కోర్టు 16 మందికి బెయిల్ మంజూరు చేసింది. నిందితులుగా ఉన్న అభ్యర్థులకు పరీక్షలు ఉండటంతో బెయిల్ ఇచ్చినట్లు సమాచారం. ఏ1 నుంచి ఏ10 వరకు ఉన్న నిందితులకు రైల్వే కోర్టు బెయిల్ మంజూరు చేయలేదు. ఈ కేసులో మొత్తం 63 మందిని రైల్వే పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు ఆవుల సుబ్బారావు బెయిల్‌ను రైల్వే కోర్టు గతంలో రిజెక్ట్ చేసింది. దీంతో ఆవుల సుబ్బారావు హైకోర్టును ఆశ్రయించాడు. ప్రస్తుతం సుబ్బారావు బెయిల్ పిటిషన్ హైకోర్టులో పెండింగ్‌లో ఉంది. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అగ్నిపథ్ పథకాన్ని నిరసిస్తూ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో కనీవినీ ఎరగని రీతిలో విధ్వంసం చెలరేగింది. ఒక్కసారిగా దూసుకువచ్చిన వేలమంది ఆర్మీ ఆశావహులు హింసాత్మక ఘటనలకు పాల్పడ్డారు. 8 రైళ్లకు చెందిన బోగీలను తగులబెట్టారు. షాపులను లూటీ చేశారు. ఆర్టీసీ బస్సులపైనా దాడిచేశారు. పక్కా పథకం ప్రకారం జరిగిన ఆ దమనకాండను ఆపేందుకు పోలీసులు జరిపిన కాల్పుల్లో ఒకరు మృతి చెందగా.. పలువురికి బులెట్లు తాకి గాయాలయ్యాయి.

## కేసీఆర్ అవినీతి సొమ్మంతా మేఘాలో ఉంది

### కాళేశ్వరం పంపులు మునిగినా పట్టించుకోరా : వైఎస్ షర్మిల

హైదరాబాద్, ఆగస్ట్ 1 (యదార్థవాది): మాయల ఫకీరు ప్రాణం చిలుకలో ఉన్నట్టు.... కేసీఆర్ అవినీతి సొమ్మంతా మేఘా కృష్ణారెడ్డి చేతుల్లో ఉందని జాఫీ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. అందుకే మేఘా కంపెనీ నిర్మించిన పంపు హౌస్‌లు మునిగినా.. దొర పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇటీవల రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల కారణంగా కాళేశ్వరం భారీ ప్రాజెక్టు అల్లకల్లోకంగా మారింది. గోదావరి వరద ఉధృతికి పంపుహౌస్‌లు పూర్తిగా మునిగిపోయాయి. ఈ నేపథ్యంలో వైఎస్ షర్మిల, సీఎం కేసీఆర్, మేఘా కంపెనీపై తీవ్ర ఆరోపణలు చేశారు. అందులో భాగంగా పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్ లో ఇటీవల మరణించిన కార్మికుల విషయాన్నీ లేవనెత్తారు. కార్మికులల ప్రాణాలు తీసినా కేసీఅర్ కంటపడదని... గుట్టలు కొల్లగొట్టి మట్టిని, ఇసుకను పక్క రాష్ట్రానికి తరలించినా... దొరకు కానరాదని ఎద్దేవా చేశారు. రూల్స్ కు విరుద్ధంగా చేసిన బ్లాస్టింగ్ ల వల్లే పంపుహౌస్ లు మునిగినా అవి దొర కమీషన్లు పెంచుకోవడానికి పనికొస్తాయని చెప్పుకొచ్చారు. అంతే తప్పితే మేఘా కృష్ణారెడ్డి మీద చర్యలు తీసుకోవడానికి మాత్రం పనికిరావని ఆరోపించారు. దొంగలకు సద్ది కట్టినట్టు కాంట్రాక్టులన్నీ మేఘాకు కట్టబెట్టారన్న ఆమె.. మేఘా తీగ లాగితే తన అవినీతి డొంక కదులుతుందని కేసీఅర్‌కు భయపడుతున్నారని విమర్శించారు. అందుకే కేసీఆర్ గారు మేఘా మీద ఈగ వాలకుండా కాపలా కాస్తున్నారని వైఎస్ షర్మిల ఆరోపించారు.

# ప్రతి పేదవానికి ఇల్లు

(మొదటి పేజీ తరువాయి..)

సమీక్షించారు. ఈ సమావేశానికి ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ గృహనిర్మాణ పనులు వేగవంతంగా ముందుకు సాగాలన్నారు. నవరత్నాలు,పేదలందరికీ ఇళ్ల కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత నివ్వాలని, చేసిన పనులకు నిధులుకూడా సక్రమంగా విడుదల చేస్తున్నామని అన్నారు. విశాఖలో ఇచ్చిన ఇళ్ల నిర్మాణ పనులు కూడా వేగంగా జరగాలన్నారు. విశాఖపట్నంలో ఇచ్చిన 1.24 లక్షల ఇళ్ల నిర్మాణ పనులకు అన్ని రకాలుగా సిద్ధంచేస్తున్నామన్న అధికారులు,అక్టోబరు చివరి నాటికి ఇళ్ల నిర్మాణం ప్రారంభమవుతుంద న్నారు. వీటి నిర్మాణం వేగంగా సాగేలా తగిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఆప్షన్ మూడు కింద ఎంపిక చేసుకున్న ఇళ్ల నిర్మాణాలూ కూడా వేగంగా సాగుతున్నాయన్న అధికారులు ఇళ్ల నిర్మాణంతో పాటు... కాలనీల్లో సమాంతరంగా మౌలిక సదుపాయాల కల్పనా పనులపైన దృష్టిపెట్టాలని సీఎం ఆదేశించారు. డ్రైనేజీ, నీళ్లు, కరెంటు వంటి మౌలిక సదుపాయాల కల్పన జరగాలన్నారు. కాలనీల్లో పనుల ప్రగతి సమీక్షించడానికి, సందేహాల నివృత్తికి వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యాన్ని అక్కడ నుంచే ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. ప్రత్యేకించి ఒక ఫోన్ నంబర్‌ను కూడా అందుబాటులో ఉంచాలని సీఎం సూచించారు. ఇదే సందర్భంలో టిడ్కో ఇళ్ల నిర్మాణ ప్రగతిని కూడా సీఎం జగన్ సమీక్షించారు. మొత్తం 1.4 లక్షల ఇళ్లు సర్వం సిద్ధం అవుతున్నాయని అధికారులు తెలిపారు. పూర్తి మౌలిక సదుపాయాలతో లబ్ధిదారులకు ఇళ్లు అందించాలని సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే రిజిస్ట్రేషన్ల ప్రక్రియనూ వేగవంతం చేయాలన్నారు. టిడ్కో ఇళ్ల నిర్వహణపై పూర్తిస్థాయిలో దృష్టిపెట్టాలని అన్నారు. వీటి నిర్వహణ బాగుండేలా మార్గదర్శకాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. 90 రోజుల్లో ఇంటిపట్టా కార్యక్రమాన్ని సీఎం సమీక్షించగా, ఇచ్చిన దరఖాస్తులను పరిష్కరించి 2,03,920 మందిని కొత్తగా తేల్చామని అధికారులు తెలిపారు. వీరిలో ఇప్పటికే లక్షమందికి పట్టాలు అందించామని అన్నారు. మిగతావారికీ అందించడానికి అన్ని ఏర్పాట్లు చేశామని అధికారులు తెలపగా, పట్టా ఇవ్వడమే కాదు, లబ్దిదారుని స్థలం ఎక్కడ ఉందో కూడా చూపించాలని సీఎం జగన్ స్పష్టత ఇచ్చారు.

# మద్యనిషేధంపై.. మాట తప్పిన జగన్

(మొదటి పేజీ తరువాయి..)




పెట్టే స్థాయికి జగన్ సర్కార్ పడిపోయిందని నారాయణ ఎద్దేవా చేశారు. ఇదిలావుంటే విశాఖ రుషికొండ కూడలి వద్ద సీపీఐ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. రుషికొండ వద్ద హరిత రిసార్ట్ నిర్మాణ స్థలం పరిశీలనకు వెళ్తుండగా సీపీఐ నేత నారాయణ సహా పలువురు నేతలను పోలీసులు అడ్డగించారు. దీంతో.. స్థల పరిశీలనకు అభ్యంతరాలేంటో చెప్పాలని పోలీసులను నారాయణ నిలదీశారు. రుషికొండ మార్గంలో బారికేడ్లు ఏర్పాటుచేసి పోలీసులు... ట్రాఫిక్ మళ్లిస్తున్నారు. స్థల పరిశీలనకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకోవడాన్ని సీపీఐ నేత నారాయణ తీవ్రంగా ఖండించారు. రుషికొండ మొత్తం తవ్వేస్తారా? అంటూ మండిపడ్డారు. రుషికొండ చూస్తామంటే ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. 'మేం ఉగ్రవాదులమా... ఎందుకు అడ్డుకుంటున్నారు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రకృతిని నాశనం చేస్తామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. విశాఖలోని రుషికొండ హరిత రిసార్ట్‌లో ఆదివారం మీడియా ప్రతినిధులను యాజమాన్యం బంధించింది. తీవ్ర వాగ్వాదం, తోపులాట తర్వాత మీడియా ప్రతినిధులు బయటకు వచ్చారు. రుషికొండపై నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నా యంటూ జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ హైకోర్టులో పిల్ వేసిన విషయం తెలిసిందే. దీనిపై హైకోర్టు ప్రశ్నించిన మేరకు పనులను పరిశీలించేందుకు పిటిషనర్ మూర్తి యాదవ్‌తో కలిసి... హైకోర్టు సీనియర్ న్యాయవాది మూర్తి అక్కడికి వచ్చారు. ఈ నేపథ్యంలో రుషికొండ బీచ్ రిసార్ట్స్ పనుల పరిశీలనకు మీడియా ప్రతినిధులు కూడా వెళ్లారు. రిసార్ట్స్‌కు ఎలా వస్తారని మీడియా ప్రతినిధులతో సంస్థ ప్రతినిధులు వాగ్వాదానికి దిగారు. మీడియాపై బీచ్ రిసార్ట్స్ నిర్వహిస్తున్న సంస్థ ప్రతినిధులు దాడి చేశారు.

# ..కాల్పుల అలజడి

హైదరాబాద్, ఆగస్ట్ 1 (యదార్థవాది): హైదరాబాద్ మాదాపూర్‌లో తెల్లవారుజామున కాల్పులు కలకలం సృష్టించాయి. నిరూస్ సర్కిల్ వద్ద వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. సోమవారం తెల్లవారుజామున 3.50 గంటల సమయంలో ఇస్మాయిల్ అనే వ్యక్తిని ముజీబ్ అనే వ్యక్తి తుపాకీతో కాల్చి చంపాడు. అనంతరం ముజీబ్ బైక్‌పై అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ కాల్పుల్లో మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇస్మాయిల్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. క్షతగాత్రుడికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. అయితే హైదరాబాద్ మాదాపూర్ కాల్పుల కేసులో కొత్త కోణం వెలుగు చూసింది. తాడ్‌బండ్‌లోని 250 గజాల భూమి విషయంలో వివాదం చోటు చేసుకుంది. ఈ భూమిని కొన్నాళ్ల క్రితమే మహ్మద్ పేరుపై రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇస్మాయిల్ గిఫ్ట్ డీడ్ చేశాడు. వివాద పరిష్కారం కోసం ఇస్మాయిల్‌ను మహ్మద్ మాదాపూర్‌కు పిలిచాడు. ఇస్మాయిల్, మహ్మద్ మాట్లాడుతుండగా జిలానీ కాల్పులు జరిపాడు. ఇస్మాయిల్‌పై కంట్రీమేడ్ వెపన్ తో 6 రౌండ్ల కాల్పులు జరిపాడు. ఘటనలో ఇస్మాయిల్ మృతి చెందగా.. అతనితో పాటు ఉన్న జహంగీర్‌కు గాయాలయ్యాయి. మహ్మద్‌కు జిలానీ రైట్ హ్యాండ్‌గా ఉన్నాడని తెలుస్తోంది. ఈ ఘటనపై జహంగీర్ మాట్లాడుతూ.. మహ్మద్-ఇస్మాయిల్ మధ్య భూ వివాదం ఉంది. గతరాత్రి మహ్మద్ కాల్ చేశాడు. మాదాపూర్‌కు నేను, ఇస్మాయిల్, అక్బర్ వెళ్లాం. మహ్మద్, ఇస్మాయిల్ కలిసి చాలా సేపు మాట్లాడుకున్నారు. ఇస్మాయిల్‌పై ఒక్కసారిగా ఫైర్ ఓపెన్ చేశారు. అడ్డుకునేందుకు వెళ్తే నాపై జిలానీ కాల్పులు జరిపాడని వెల్లడించాడు. అయితే తెల్లవారు జామున రియల్ ఎస్టేట్ వివాదంలో ఇరు వర్గాల మధ్య జరిగిన కాల్పుల్లో ఒకరు మృతి చెందగా.. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. నీరూస్ సిగ్నల్ వద్ద దుండగులు కాల్పులు జరిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇస్మాయిల్‌ను దారుణంగా హతమార్చిన ఘటన తీవ్ర సంచలనం రేపింది. ఇస్మాయిల్‌పై పాయింట్ బ్లాంక్‌లో కాల్పులు జరిపారు. ఇస్మాయిల్‌తో పాటు మరో వ్యక్తి జహంగీర్‌పై సైతం కాల్పులు జరిపారు. ఇస్మాయిల్ మృతి చెందగా... జహంగీర్ పరిస్థితి విషమంగా ఉంది. రియల్ ఎస్టేట్ వివాదమే కాల్పులకు కారణంగా తెలుస్తోంది. ఇస్మాయిల్, జహంగీర్, మహ్మద్ అనే ముగ్గురు వ్యక్తుల మధ్య రియల్ ఎస్టేట్ వివాదం కొంతకాలంగా నడుస్తోంది. వివాదాన్ని పరిష్కరించుకునేందుకు మహ్మద్ వారిద్దరినీ నీరూస్ దగ్గరికి పిలిచాడు. వీరి మధ్య కొంతసేపు చర్చలు జరిగినట్టు తెలుస్తోంది. చర్చలు జరుగుతుండగానే మహ్మద్ ఫైరింగ్ ఓపెన్ చేసినట్టు సమాచారం. ఇస్మాయిల్ పక్కన ఉన్నవారిని చెదర గొట్టేందుకు.. మరో వెపన్‌తో జిలానీ అనే వ్యక్తి సైతం మహ్మద్‌కు మద్దతుగా కాల్పులు జరిపినట్టు తెలుస్తోంది. ఇద్దరిపై కాల్పులు జరిపిన అనంతరం మహ్మద్, జిలానీ అక్కడి నుంచి పారిపోయారు. తీవ్రగాయాలపాలైన ఇస్మాయిల్‌ను అతని మిత్రులు ఉస్మానియా ఆస్పత్రికి తీసుకెళ్లగా.. అక్కడ చికిత్స పొందుతూ మరణించాడు. జహంగీర్‌కు చికిత్స జరుగుతోంది. స్థిరాస్తి గొడవల వల్లే ఈ హత్య జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. కాగా, ఘటనా స్థలంలో మొత్తం ఐదుగురు ఉన్నట్లుగా పోలీసులు భావిస్తున్నారు. ఇస్మాయిల్, ముజీబ్ సహా మిగతా వారంతా పాతబస్తీకి చెందినవారిగా గుర్తించారు. ఘటనా స్థలంలో క్లూస్ టీం ఆధారాలు సేకరిస్తున్నది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# నగరంలో ర్యాష్ డ్రైవింగ్‌పై.. లేజర్ గన్ కెమెరాలు

(మొదటి పేజీ తరువాయి..)

సిటీ రోడ్లపై రోజూ లక్షలాది వాహనాలు తిరుగుతుంటాయి. ఇక సిటీలో రాష్ డ్రైవింగ్ చేసేవారి సంఖ్య కూడా ఎక్కువగా ఉంటోంది. రాత్రి సమయాల్లో లో ఫుల్‌స్పీడ్‌తో దూసుకెళ్లి ప్రమాదాలు చేసే వారు తక్కువేం కాదు. అందుకే ఈ వేగానికి అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు అధికారులు. జీహెచ్ఎంసీ, పోలీసు, రవాణాశాఖ అధికారులు ఇచ్చిన నివేదికల ఆధారంగా ప్రభుత్వం వేగ పరిమితులను మూడు కేటగిరీలుగా డివైడ్ చేసింది. గ్రేటర్ పరిధిలో వేగాన్ని నియంత్రిస్తూ మే నెలలో ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఒట నగరాల్లో ప్రమాదాల తీవ్రత తగ్గించేందుకు అధికారులు ఎన్నో ప్రణాళికలు అమలు చేస్తున్నారు. జూబ్లీహిల్స్, మాదాపూర్ లో గంటకు 80 కిలోమీటర్లు, అబిడ్స్ రూట్లో 40, ఉప్పల్ లో 50 కిలోమీటర్ల వేగంతోనే వెళ్లాలనే నిబంధనలు ఇకపై ఉండవు. వన్ వే.. టూ వే రహదారులపై వెళ్లే వాహనాలకు మాత్రమే స్పీడ్ లిమిట్ ఉండనుంది. కొత్తగా వచ్చిన స్పీడ్ లిమిట్ నిబంధనలు జీహెచ్ఎంసీ పరిధిలో మాత్రమే ఉంటాయి. ఇప్పటి వరకు గ్రేటర్ పరిధిలో అన్ని రకాల వాహనాల వేగ పరిమితి ఒక్కో ఏరియాలో ఒక్కో రకంగా ఉండేది. ఈ వేగాన్ని మించితే ట్రాఫిక్ పోలీసులు జరిమానాలు వేస్తున్నారు. అయితే తాజాగా ఈ స్పీడ్ లిమిట్ ను పెంచడంతో పాటుగా ఆయా వాహనాల వేగ పరిమితులను వేర్వేరుగా నిర్ణయించారు. దీని ప్రకారం కార్లకు 60 కిలోమీటర్లు, బస్సులు, లారీ, ఆటో, బైక్ లకు 50 కిలోమీటర్ల స్పీడ్ లిమిట్ పెంచారు. అలాగే డివైడర్స్ లేని చోట కార్లకు 50 కిలోమీటర్ల స్పీడ్ లిమిట్ నిర్ణయించగా.. బస్సులు, లారీలు, ఆటోలు, బైక్ లకు 40 కిలోమీటర్ల లిమిట్ పరిమితం చేశారు. కాలనీల్లో అన్ని రకాల వాహనాలకు 30 కిలోమీటర్ల వేగానికి పరిమితం చేస్తున్నట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. అలాగే జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని ఫ్లైఓవర్లకు మాత్రం 40 కిలో మీటర్ల స్పీడ్ లిమిట్ ఉంటుందని రాచకొండ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ తెలిపారు. హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పీడ్ లిమిట్ కు సంబంధించిన నిబంధనలను కఠినంగా అమలు చేస్తున్నారు. రోడ్లపై స్పీడ్ లేజర్ గన్ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఆయా రోడ్లపై ఉన్న స్పీడ్ లిమిట్ ను క్రాస్ చేసి వాహనాలు వేగంగా వెళ్తే... వెయ్యి రూపాయల ÷న్ వేస్తామని ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నారు. ఒక్క రోజులో ఎన్ని సార్లు స్పీడ్ లిమిట్ రూల్స్ బ్రేక్ చేస్తే.. అన్ని సార్లు వెయ్యి రూపాయల జరిమానాలు పెరుగుతూ ఉంటాయని ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నారు. ఇకనుంచి జీహెచ్ఎంసీ పరిధిలో వాహనదారులు రోడ్లపై జాగ్రత్తగా వెళ్లాల్సిందే... ఇష్టమొచ్చినట్లుగా ర్యాష్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్‌తో వెళ్తే... భారీ ఫైన్లు తప్పవు. జరిమానాలతోపాటు కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## కామన్‌వెల్త్ క్రీడల్లో.. అంచితకు గోల్డ్‌మెడల్

**లండన్, ఆగస్ట్ 1 (యదార్థవాది) :** కామన్వెల్త్ క్రీడల్లో భారత ఆటగాళ్లు అదరగొడుతున్నారు. తాజాగా వెయిట్‌లిఫ్టింగ్‌లో భారత్‌కు మరో స్వర్ణాన్ని అందించారు. వెయిట్‌లిఫ్టింగ్ 73 కిలోల కేటగిరీలో అచింత షూలి పసిడి సాధించాడు. కామన్వెల్త్ క్రీడల వెయిట్‌లిఫ్టింగ్‌లో భారత్ ఖాతాలో మరో స్వర్ణం చేరింది. పురుషుల 73 కేజీల ఫైనల్లో అచింత షూలి పసిడి సాధించాడు. ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ముగిసిన ఈ పోటీలో ఆరంభం నుంచి స్థిరంగా బరువులు ఎత్తిన 20 ఏళ్ల ఈ బెంగాల్ లిఫ్టర్ ప్రత్యర్థుల నుంచి పోటీ ఎదురైనా వారిని వెనక్కి నెట్టి పతకాన్ని సొంతం చేసుకున్నాడు. స్నాచ్ తొలి ప్రయత్నంలోనే 137 కేజీల బరువు లిఫ్ట్ చేసిన అచింత.. ఆ తర్వాత రెండో ప్రయత్నంలో 140 కేజీలు.. మూడో ప్రయత్నంలో 143 ఎత్తి గేమ్స్ రికార్డును సృష్టిస్తూ అగ్రస్థానంలో నిలిచాడు. క్లీన్ అండ్ జెర్క్‌లోనూ తొలి ప్రయత్నంలో 166 కేజీలు తేలిగ్గా ఎత్తిన అచింత.. రెండో లిఫ్ట్‌లో 170 కేజీలు ఎత్తడంలో విఫలమయ్యాడు. అయితే మూడో ప్రయత్నంలో 170 కేజీలు లిఫ్ట్ చేసి మొత్తం మీద 313 కేజీలతో పసిడి సొంతం చేసుకున్నాడు. హిదాయత్ (303 కేజీలు, మలేసియా) రజతం గెలవగా.. షాద్ (298 కేజీలు, కెనడా) కాంస్యం సాధించాడు. 2021 జూనియర్ ప్రపంచ వెయిట్‌లిఫ్టింగ్‌లో రజతం గెలిచిన అచింత.. కామన్వెల్త్ వెయిట్‌లిఫ్టింగ్‌లో 2019, 2021ల్లో ఛాంపియన్‌గా నిలిచాడు. ఇదిలావుంటే భారత్‌కు మూడో బంగారు పతకాన్ని అందించిన అచింతకు ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రపతి ముర్ము సహా ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. 'అనుకున్న మెడల్ గెలిచేశావుగా.. ఇప్పుడు దర్జాగా వెళ్లి మూవీ చూడు' అంటూ అచింతకు మోదీ స్పెషల్ విషెస్ తెలిపారు.బంగారు పతకాన్ని సాధించిన అచింతను పలువురు ప్రముఖులు అభినందిస్తున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కంగ్రాట్స్ చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. 'అనుకున్నది సాధించావుగా.. ఇప్పుడు వెళ్లి హ్యాపీగా సినిమా చూసుకో' అంటూ ట్వీట్ చేశారు.

## రాష్ట్రంలో మళ్ళీ వర్షాలు

హైదరాబాద్, ఆగస్ట్ 1 (యదార్థవాది) : రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో ఈ నెల 5వ తేదీ వరకు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. సోమవారం యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. పలు జిల్లాల్లో ఉరుములు మెరుపులతో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మంగళవారం పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడుతాయని చెప్పింది. ఈ నెల 3న ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయని, పలుచోట్ల ఉరుములు, మెరుపులతో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. 4న కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. 5న రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్ధిపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని వివరించింది.

## లాయర్ మల్లారెడ్డి దారుణ హత్య

(మొదటి పేజీ తరువాయి..)

అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. అయితే ఈ హత్య ఎవరు చేశారనేది మిస్టరీగా మారింది. విషయం తెలుసుకున్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ములుగు పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని హత్య జరిగిన స్థలాన్ని పరిశీలించారు. మృతుడు లాయర్ మల్లారెడ్డి మల్లంపల్లి సమీపంలో ఉన్న పెట్రోల్ పంపు ఓనర్ కాగా అతనికి ఎర్రమట్టి క్వారీలు ఉన్నట్లు సమాచారం . అయితే ఎర్రమట్టి క్వారీల గొడవలు పాత కక్షల వల్లనే మల్లారెడ్డిని తెలియని వ్యక్తులు హత్య చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. హత్య జరిగిన ఘటన స్థలానికి ములుగు ఏఎస్పి, సీఐ, ఎస్ఐలు చేరుకుని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. వివరాలను కొద్ది రోజుల్లోనే వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

### న్యాయవాది మల్లారెడ్డి మరణం భాదకరం : ములుగు ఎమ్మెల్యే సీతక్క

హన్మకొండ కు చెందిన న్యాయవాది ములగుండ్ల మల్లారెడ్డి ని ములుగు మండలం పంది కుంట స్టేజి వద్ద దుండగులు అతి కిరాతకంగా కత్తులతో దాడి చేసి చంపడం భాదాకరం అని, హత్య వెనుక ఉన్న వారిని, హత్య చేసిన దుండగులను పోలీస్ అధికారులు గుర్తించి నిందితులను కటినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క డిమాండ్ చేశారు.



**అడ్డగూడూరు ఆగష్టు1 (యదార్థవాది):** యాదాద్రి భువనగిరి జిల్లా, అడ్డగూడూర్ మండల తహసీల్దార్ కార్యాలయం ముందు రాష్ట్ర విఆర్ఏ,జేఏసీ పిలుపు మేరకు విఆర్ఏ నిరవధిక సమ్మె 8 వ రోజుకు చేరుకుంది, సమ్మెలో భాగంగా వినూత్న రితిలో సమ్మె శిబిరంలో వంట వార్పు కార్యక్రమం చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి వీరన్న మాట్లాడుతూ ముఖ్యమంత్రి విఆర్ఏ లకు ఇచ్చిన హామీలు అమలు చేసేవరకు సమ్మె విరమించేది లేదు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూర్ మండల అధ్యక్షులు మేకల యాదగిరి, ఉపాధ్యక్షులు బందెల విరస్వామి, కోశాధికారి చిత్త లూరి స్వామి, మహిళ విభాగం అధ్యక్షురాలు బండ మాధవి, సోషల్ మీడియా కన్వీనర్ బుంగ చరణ్ రాజ్,కృష్ణ, వెంకన్న, నరేష్, చరణ్, మల్లేష్, ఆంజనేయులు, నరసింహ, లతీఫ్, సురేందర్, సోమయ్య, చంద్రమౌళి, రామనర్సమ్మ, గోపాల్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పొంగులేటి వారి పెళ్లి సందడి

**22వ వార్డులో పత్రికలను పంపిణి చేసిన కొర్లపాటి కిరణ్,అదూరి రవి**





**ఇల్లందు, ఆగష్టు1 (యదార్థవాది):** ఖమ్మం మాజీ ఎంపి,టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుమార్తె వివాహ శుభలేఖలను ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో గల 22 వ వార్డు నందు కొర్లపాటి కిరణ్, ఆదూరి రవి అద్వర్యంలో శుభలేఖలను పంపిణి చేయడం జరిగింది. శుభలేఖతో పాటుగా ప్రతి ఇంటికి గోడ గడియారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 22వ వార్డు టిఆర్ఎస్ నాయకులు కొర్లపాటి కిరణ్, ఆదూరి. రవి, బాలకృష్ణ, విజయ్, రాజు,శీను,యాసీన్,సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఏల నిరవధిక సమ్మెకు అండగా కాంగ్రెస్



**ఇల్లందు/బయ్యారం ఆగష్టు1 (యదార్థవాది):** ఇల్లందు నియోజకవర్గ పరిధిలో గల బయ్యారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట విఆర్ఎలు చేస్తున్న నిరవధిక సమ్మెలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ భూక్యా రామ చంద్రనాయక్ మాట్లాడుతూ 2020 సెప్టెంబర్ 9న అసెంబ్లీలో సిఎం కేసీఆర్ ప్రకటించిన విధంగా వీఆర్ఏలకు పే స్కేల్ వెంటనే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అర్హతగల వీఆర్ఏలకు తక్షణమే పదోన్నతి కల్పించాలన్నారు.55 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగం ఇస్తూ,పదవి విరమణ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వీఆర్ఏల సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. వీఆర్ఏలను నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో బయ్యారం మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, బయ్యారం పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ గోగినేని సీతారామయ్య, రామచంద్రాపురం ఎంపీటీసీ భూక్యా లక్ష్మీ గణేష్, సొసైటీ డైరెక్టర్ కేత మల్లు,నాయకులు వడ్లమూడి సురేష్, తిరుమల సుధాకర్,కోడి శ్రీనివాస్,గౌరిశెట్టి వెంకన్న, రామస్వామి, వీఆర్ఏలు,తదితరులు పాల్గొన్నారు.

## ఔషాపూర్ పంచాయతీ సమావేశం



**ఘట్కేసర్, ఆగష్టు1 (యదార్థవాది):** ఘట్కేసర్ ఔషపూర్ గ్రామ సర్పంచి ఏనుగు కావేరీ మచ్చేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సాధారణ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర స్థానిక సంస్థల అధ్యక్షులు, మేడ్చల్ జిల్లా ఎంపిపిల ఫోరం అధ్యక్షులు, ఘట్కేసర్ మండల ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ గ్రామంలో ఉన్న సమస్యలపై అడిగి తెలుసుకుని రానున్న రోజుల్లో మొహరం, రాఖీ పౌర్ణమి, బోనాలు ఉంటాయి కావున ప్రతి కాలనిని శుభ్రంగా ఉంచాలని, వర్షాలు ఎక్కువగా కురుస్తున్నాయి. కావున ప్రజలకు పరిసరాలను శుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ ఐలయ్య యాదవ్, వార్డు సభ్యులు మల్లేష్, రాధా, వీరేష్, రవి నాయక్, కుశలవ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు నరసింహ గౌడ్, జయశ్రీ, గ్రామ సెక్రెటరీ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

- బాధితులకు అండగా నిలుస్తామంటున్న సిపిఐ నాయకులు



**వేలేరుపాడు, ఆగస్టు1 (యదార్థవాది) :** మండలంలోని పుచిరాల కాలనీలో,రేపాక గొమ్ము ఉపసర్పంచ్ సొడె ప్రసాద్ అధ్యక్షతన సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి బాడిశా రాము మాట్లాడుతూ ముంపు ప్రాంతాల కుటుంబాలకు గోదావరి వరదలు అపార నష్టాన్ని మిగిల్చియన్నారు.పేద కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయి చిన్నాభిన్నం అయ్యాయన్నారు. ఆదుకోవాల్సిన ప్రభుత్వం తూతూమంత్రంగా సహాయం అదించి చేతులు దులుపుకుం దన్నారు. పోలవరం ప్రాజెక్టు వలన గోదావరి వరదలు వచ్చినప్పుడు ముంపు ప్రాంతాలను ఖచ్చితంగా ముంచుతాయని తెలిసి నిర్వాసితులను ప్రభుత్వం నిండా మంచిదని, ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వలన వందల కుటుంబాలు ఇల్లు కూలిపోయి నిలువ నీడ లేకుండా జీవించే పరిస్థితి ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో కూడా నిర్వాసితులకు పూర్తి భరోసా కల్పించకపోవడం చాలా బాధాకరమన్నారు. అనేక ఏళ్లుగా తరలింపుపై అదుగో ఇదిగో అంటూ చేసిన ప్రకటనలతో నిర్వాసితులకు అయోమయ పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో సరైన ఉపాధి లేక, ఇల్లుతో పాటు శాశ్వతంగా ఏ పని చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వ అలసత్వం వలన నలిగిపోతున్న నిర్వాసితులకు న్యాయం జరిగేది ఎప్పుడు తెలియకుండా పోయిందని వాపోయారు. ఓవైపు గోదావరి వరదలు 41.15 కాంటూరు పరిధిలోని, అన్ని గ్రామాలను ముంచెత్తిన విషయం తెలిసిందేనని, అవి కళ్ళ ముందు



కనబడుతున్న 45 కాంటూర్ కి ప్యాకేజీ ఇవ్వలేమని చేతులెత్తేయడం నిర్వాసితుల మనుగడకు చాలా ఇబ్బందికరమని పేర్కొన్నారు. దీనిపై భవిష్యత్తులో కచ్చితంగా పోరాడుతామన్నారు. అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు మాట్లాడుతూ అనేక ఏళ్లుగా గిరిజనలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు వెంటనే పట్టాలు పంపిణీ చేయాలన్నారు. పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకొని నేటికీ ఏ ఒక్క గిరిజన కుటుంబానికి న్యాయం చేయకపోవడం సరైన చర్య కాదని ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి భూమిపై హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏపీజీఎస్ జిల్లా కార్యదర్శి కారం దారయ్య, రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పిట్టా వీరయ్య, బంధం అర్జున్, కురిమెళ్ళ వెంకటేశ్వర్లు, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఎర్ర మధు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు టిడిపి నిత్యవసరాలు

**వేలేరుపాడు ఆగస్టు1 (యదార్థవాది) :** మండలంలోని ఇటీవల గోదావరి వరదల వలన సర్వం కోల్పోయిన వేలేరుపాడు మండలం, రుద్రంకోట గ్రామ ప్రజలకు 500 కుటుంబాలకు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పంపించిన బియ్యం, కూరగాయలను నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా బాదితులు నారా లోకేష్ కి బాదితులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ బొరగం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బాధితులకు అండగా ఉంటుందని, అన్నివిధాలా న్యాయం జరిగేలా ప్రభుత్వం పై పోరాడతామని, అధైర్య అడవద్దని తెలియజేశారు. వారివెంట మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్, ప్రధాన కార్యదర్శి కట్టం రాంబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు కొఠారి రామారావు, ఎస్టీ సెల్ రాష్ట్ర




కార్యదర్శి గొంది నాగేశ్వరరావు, ఐటిడిపి ఏలూరు పార్లమెంట్ అధ్యక్షులు శావిలి సుభాష్ చంద్రబోస్, నాయకులు అమరవరపు వేంకటేశ్వర్లు, బోలిన బాబ్జీ, ముదిగొండ రామకృష్ణ, కొఠారి సత్యనారయణ, చిట్టూరి శ్రీనివాసరావు, కొక్కెరపాటీ యువరాజు, తుంగా అలివేలు, మద్దినశెట్టి సూర్యనారాయణ, అల్లక సత్యనారాయణ, ఏలూరు అజేష్, హేమంత్, కోటిపల్లి ముత్యాలరావు, నూపా శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను అమలు చేయండి

- బిఎస్పి పటాన్ చెరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఓం ప్రకాష్
- వంట వార్పు కార్యక్రమంలో పాల్గొన్న బిఎస్పి నేతలు



**పటాన్ చెరు, ఆగస్ట్1 (యదార్థవాది) :** వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే అమలు చేయాలని బహుజన సమాజ్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇన్చార్జ్ సింగారం ఓం ప్రకాష్ డిమాండ్ చేశాడు. పటాన్ చెరు మండలం వీఆర్ఏలు చేపట్టిన సమ్మె ఎనిమిదవ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా వంటా వార్పుతో ప్రభుత్వ వైఖరికి తమ నిరసనను తెలియజేశారు. బహుజన్ సమాజ్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జ్ న్యాయవాది సింగారం ఓంప్రకాష్ అక్కడికి చేరుకొని వారి నిరసనకు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఓంప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేదంటే ప్రగతి భవన్ ముట్టడికి వెనుకాడబోమని హెచ్చరించారు. వాళ్ళు మీ ఆస్తులలో వాటా మీ ఫామ్ హౌస్ లో చోటు మీ కూతురుకి విదేశాల్లో ఉన్న కోట్ల విలువ చేసే బిల్డింగులు అడగలేదని వారి కష్టానికి తగిన ఫలితం మాత్రమే కోరుతున్నారని అన్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరుచుకొని వీఆర్ఏలకు న్యాయం చేయాలని పేస్కేల్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వంటావార్పు కార్యక్రమంలో భాగంగా ఓంప్రకాష్ సహచర బిఎస్పీ నాయకులు వీఆర్ఏలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ అమీన్ పూర్ మున్సిపల్ ప్రెసిడెంట్ కైతలపురం రాములు,అమీన్ పూర్ బిఎస్పీ మండల కన్వీనర్లు చంద్రశేఖర్,చిన్నగళ్ళ గిరిబాబు రామచంద్రాపురం శివ,అజయ్ తదితర బిఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

### ఆడబిడ్డల పెళ్లిళ్లకు
# కొండంత అండ ముఖ్యమంత్రి కేసీఆర్

**రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**పెద్దపల్లి, ఆగష్టు 1 (యదార్థవాది) :** తెలంగాణ రాష్ట్రంలోని పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు భారం కావద్దని భావించి దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం కల్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశ పెట్టి పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కొండంత అండగా నిలుస్తున్నరని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 25, 26, 38, 39, 48వ డివిజన్ ల్లో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటాన్ని లబ్ధిదారులకు ఎమ్మెల్యే స్వయంగా అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ సంక్షేమం ప్రతి ముఖాల్లో ఆనందం నింపడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గొప్ప పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. పేద కుటుంబాల్లో అనందం నింపుతున్న పథకం కళ్యాణ లక్ష్మి అన్నారు. రామగుండం నియోజకవర్గంలో మాంజూరైనా కళ్యాణ లక్ష్మీ లబ్ధిదారులు చెక్కులతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటం ఇంటింటికి వెళ్లి అందిస్తు లబ్ధిదారులు ముఖాల్లో అనందం చూస్తున్నమన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేద యువతి పెళ్లికి కళ్యాణలక్ష్మి ఓ వరంగా నిలుస్తుందన్నారు. సీఎం కేసిఆర్ ముందస్తు ఆలోచనలతో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు పోతుందని, రానున్న రోజుల్లో అభివృద్ధిలో భారతదేశంలోనే నెం.1రాష్ట్రంగా తెలంగాణ అవతరించబోతుందన్నారు. యావత్ భారతవనిలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే సంక్షేమ ఫలాల అమలవుతుండటం ఎంతో గర్వంగా ఉందన్నారు. ప్రజా సంక్షేమానికే కేసిఆర్ పెద్దపీత వేశారని, అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారన్నారు. ప్రస్తుతం కాలంలో ఆడబిడ్డ పెళ్లి చేయాలంటే ఎంతో ఆర్థికశ్రమతో కూడుకుందని, ఈ ఇబ్బందిని దృష్టిలో పెట్టుకుని సీఎం కేసిఆర్ తన వంతు బాధ్యతగా కళ్యాణలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి, అమలుచేస్తు పేదింటి కుటుంబాల్లో ఆనంద వెలుగులు నింపుతున్నారన్నారు. భారతదేశంలో కళ్యాణలక్ష్మి పథకం గర్వించదగిన పథకమని, పేదింటి ఆడబిడ్డకు పెళ్లి భారం కావద్దు అనే సంకల్పంతోనే కేసిఆర్ కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్నారన్నారు. రామగుండం నియోజకవర్గంలోని ప్రజాశ్రేయస్సుకు తాను ఎల్లవేళలా ఈ కార్యక్రమాల్లో నగర మేయర్ డాక్టర్ బంగి అనీల్ కుమార్, కార్పొరేటర్లు పొన్నం విద్యలక్ష్మణ్ గౌడ్, మంచికట్ల దయాకర్, గడ్డి కనకయ్య, జెట్టి జ్యోతిరమేష్ యాదవ్, అచ్చవేణు, అడ్డాల స్వరూప రామస్వామి, కో ఆప్షన్ మెంబర్ తస్నీమ్ భాను, నాయకులు అడ్డాల రామస్వామి, గనముక్కల తిరుపతి, నూతి తిరుపతి, నీరటి శ్రీనివాస్, సిరిపురం మాణిక్యం, తానిపర్తి కృష్ణరావు, పీచర శ్రీనివాస్, జెట్టి రమేష్ యాదవ్, నూనె ఓదేలు, జావేద్, మోహీద్ సన్నీ, దేవి లక్ష్మినర్సయ్య, రత్నకరం సింహాచలం, ప్రతాప్, రాజేష్, కాడె విజయ్, ఒజ్జ సురేష్, నాని, ప్రశాంత్, డాక్టర్ శ్రీను, సిద్రాల అశోక్, రాజేందర్, బొంకూరి రవి, సతీష్ అమీర్శెట్టి తదితరులు పాల్గొన్నారు.



**మల్కాజిగిరి, ఆగష్టు1 (యదార్థవాది):** మల్కాజ్ గిరి ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు కల్పనకు తగిన చర్యలు తీసుకోవాలని బిజెపి మల్కాజిగిరి అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. సోమవారం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో మల్కాజ్ గిరి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా నుద్దేశించి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ మల్కాజ్ గిరి ప్రభుత్వ ఆసుపత్రి సమస్యల నిలయంగా మారిందని విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రికి ఉండాల్సిన కనీస సదుపాయాలు లేవని వాపోయారు. కొన్ని సందర్భాలలో అత్యవసర సేవలు పని చేయడం లేదని తెలిపారు. నిలదీసిన రోగులు, రోగుల బందువుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అధికారుల, సిబ్బంది తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.రోగులకు మందులు నామ మాత్రంగానే ఇస్తున్నారని, పలువురు రోగులు ఈ సమస్యలను బిజెపి నాయకుల దృష్టికి తీసుకు రావడంతో తాము చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా జిల్లా ఆసుపత్రిలో 50పడుకలు మాత్రమే ఉన్నాయని, వెంటనే యుద్ధ ప్రాతిపదికన 300పడకలకు పెంచాలని డిమాండ్ చేశారు. అంతేగాక ఆసుపత్రిని పట్టి పీడిస్తున్న సిబ్బంది కొరతను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు శిల్పారెడ్డి, సీనియర్ నాయకులు అర్ కే శ్రీనివాస్, నరహరి,తేజ, ధనరాజ్, హనుమంతరావు,ప్రసన్న, నాగరాజ్, సోమ శ్రీనివాస్, లక్ష్మణ్ గౌడ్, చందు, రాకేష్, అంజలి, దేవి, సుశీల, జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ మహాసభల కరపత్రం విడుదల



**మేడిపల్లి, ఆగష్టు1 (యదార్థవాది):** ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుట్ట లక్ష్మణ్ షాపూర్ నగర్‌లో జిల్లా మహాసభల కరపత్రం విడుదల చేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు. ఆగష్టు ఐదున మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మహాసభ మేడిపల్లి మండలం ఉప్పల్ డిపోలో నిర్వహించడం జరుగుతుంది. మహాసభలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేకవిధానాలపైచర్చించి, భవిష్యత్ విద్యార్థి ఉద్యమాలు నిర్మించే కార్యక్రమం ఉంటుంది. అదే విధంగా జిల్లాలో ఉన్న విద్యారంగ సమస్యలు, దాని పరిష్కార మార్గాలను విద్యార్థి ఉద్యమాల ద్వారా నిర్వహించడం,తదితర అంశాలపై మహాసభ నిర్వహించుకోబుతున్నాం. అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్.జిల్లా నిర్మాణ బాధ్యులు ఉమా మహేష్, ఏ.ఐ.ఎస్.ఎఫ్.జిల్లా సహాయ కార్యదర్శి నాగజ్యోతి, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ అన్వర్, జిల్లా నాయకులు శివ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల డిమాండ్లు నెరవేర్చాలి

**మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి విమల్ కుమార్**



**గార్ల, ఆగష్టు1 (యదార్థవాది):** వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి విమల్ కుమార్ జైన్ డిమాండ్ చేశారు. రాష్ట్ర వీఆర్ఏల జేఏసీ పిలుపు మేరకు గార్ల మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో తలపెట్టిన వీఆర్ఏల నిరవధిక సమ్మె ఎనిమిదవ రోజుకు చేరుకుంది సోమవారం బిజెపి పార్టీ నాయకులు నిరవధిక సమ్మెకు తమ పూర్తి మద్దతు తెలిపి వీఆర్ఏలతో పాటుగా దీక్షలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు వీఆర్ఏలకు పేస్కేలు అమలు చేసి ఉద్యోగ భద్రత కలించాలని అన్నారు. ఉద్యోగులపై సీఎం కేసీఆర్ సవతి తల్లి ప్రేమ కనబరుస్తున్నారని విమర్శించారువీఆర్ఏలందరికీ పేస్కేల్ ఇస్తామని, వయసు పైబడిన వారి వారసులకు ఉద్యోగాలు ఇస్తామని నిండు అసెంబ్లీలో 20 నెలల క్రితం సీఎం కేసీఆర్ ప్రకటించినా నేటికీ నెరవేరలేదని అన్నారు. అర్హులైన వీఆర్ఎలకు వెంటనే పదోన్నతులు కల్పించాలని అన్నారు. విఆర్ఏ ల డిమాండ్లను వెంటనే అమలు చేయాలని లేని యెడల ప్రభుత్వం దిగివచ్చే విధంగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో దశల వారీగా పోరాటాలు చేస్తూ వారికి అండగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీను రాము మండల అధ్యక్షులు జస్వంత్ ప్రసాద్ ఠాగూర్ మండల నాయకులు నాగేంద్రబాబు దేవా సందీప్ వీఆర్ఏ సంఘం మండల అధ్యక్షులు వెంకన్న ఉపాధ్యక్షుడు వెంగళరావు వీఆర్ఏలు ముత్తయ్య శ్రీను సులోచన వెంకటలక్ష్మి కాంతమ్మ రాము చంటి రాములు రవి పాషా నాగమ్మ నరేందర్ వీరయ్య అనిల్ వెంకన్న నాగేశ్వరరావు మౌనిక రాంబాబు సత్యనారాయణ శ్రీను నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## యాదవ యువజన సంఘం నూతన కార్యవర్గం

**వేములవాడ, ఆగష్టు1 (యదార్థవాది):** రాజన్న సిరిసిల్ల జిల్లా యాదవ యూత్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా యాదవ యూత్ అధ్యక్షులుగా కాశవేణి మహేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా మందాటి తిరుపతి యాదవ్,గౌరవ అధ్యక్షులుగా మోతె మహేష్ యాదవ్, ఉపాధ్యక్షులుగా శీలం విజయ్ యాదవ్, కొమ్మనబోయిన సంతోష్ యాదవ్, కోశాధికారిగా గంగుల ప్రశాంత్ యాదవ్, సహాయకార్యదర్శిగా బొజ్జ తిరుపతి యాదవ్, ప్రచార కార్యదర్శిగా వట్టెల రాజు యాదవ్ లను జిల్లా అధ్యక్షులు మిరాల భాస్కర్ యాదవ్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోడం జరిగింది.



